95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 సంచిక 87
మంగళవారం జూన్ 16, 2026
పేజీలు 8 వెల-5

✆7013085919
CONSTRUCTION & BUILDERS
Housing Loans | Mortgage Refinancing | Expert Loan Guidance
Fast Approval | Trusted Advice | Personalized Support
#6-1-136/1, baramcompound,
padmadarao nagar, secunderabad

# అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

స్వాగతిస్తూ ఎక్స్ వేదికగా మోడీ ప్రకటన



**న్యూఢిల్లీ,జూన్15 :** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్వాగతించారు. ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరుదేశాలు ఓ అంగీకారానికి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. ఎన్నో దేశాల్లో ప్రాణనష్టం వాటిల్లింది. ఈ యుద్ధాన్ని ముగించేలా అమెరికా, ఇరాన్ అంగీకారం కుదుర్చుకోవడం స్వాగతించే విషయం. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ పరిణామం సాయపడుతుందని భారత్ విశ్వసిస్తోంది. సుస్థిరమైన తుది ఒప్పందానికి దారితీసేలా.. మిగిలిన అంశాల పైనా సానుకూల చర్చలు జరుగుతాయని విశ్వసిస్తున్నాం అని మోదీ రాసుకొచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేలా ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని టెహ్రాన్ కూడా ధ్రువీకరించింది. దీనిపై స్విట్జర్లాండ్ వేదికగా జూన్ 19న ఇరుదేశాలు సంతకాలు చేయనున్నాయి. హర్మూజ్‌లో అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగించడం, ఈ జలసంధిని పూర్తిగా తెరవడం, ఇరాన్ చమురుపై ఆంక్షలు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది.

### తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

## రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూన్15 :** తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది.సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు.

మిగతాద్ది 2 లో

# మెట్రోపై రాజకీయ రగడ

## కేటీఆర్-కిషన్ కలిసి మెట్రో అడ్డుకున్నారా?

- హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి
- కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం
- ఎన్వోసి ఇప్పించడంలో కూడా విఫలం
- ఎల్ అండ్ టికి రుణ బదలాయింపును అడ్డుకున్న పెద్దమనిషి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి
- మోడీ హామీల అమలుపై చెప్పండి...నేను రాజీనామాకు సిద్ధం
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు



**హైదరాబాద్,జూన్15 :** మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు.కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు.

2లో..



# తెలంగాణ బియ్యానికి విదేశీ డిమాండ్

- తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- రైతులు వాటినే పండించేలా దిశా నిర్దేశం
- మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
- ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

**హైదరాబాద్,జూన్15 :** రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

మిగతాద్ది 2 లో



# శ్రీశైలంలో కిషన్ రెడ్డి దంపతులు

**శ్రీశైలం,జూన్15** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను సోమవారం ఉదయం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకగా, ఈవో స్వామి వార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.

### ధాన్యం సేకరణలో

# కేంద్రం ప్రేక్షకపాత్ర

» మద్దతు ధరలు ప్రకటించి మిన్నకుంటోంది
» కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల
» జొన్న,మొక్కజొన్నలను ఎంఎస్‌పి పరిధిలోకి తేవాలి



2లో..

**హైదరాబాద్,జూన్15 :** తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. మద్దతు ధర, ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా.. కేంద్రం నుంచి ఆశించిన స్పందన లభించడం లేదని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస ధరలు వస్తాయని ఆశగా సాగు చేసిన రైతులకు న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మొక్కజొన్న కొనుగోళ్లు, నిల్వ సౌకర్యాలు, గన్ని బ్యాగుల లభ్యత, రవాణా ఏర్పాట్లు, కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమగ్రంగా చర్చించారు. ఇప్పటికైనా సేకరించిన పంటలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



# తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

- అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి

**హైదరాబాద్,జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు.

మిగతాద్ది 2 లో

# సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

- ఓపెన్ కాస్ట్‌లత విస్తరణతో సంస్థకు నష్టం
- సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి
- కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్‌తో కలసి పోరాటం
- బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత



2లో..

**మంచిర్యాల,జూన్15 :** సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు.

# మెట్రోపై రాజకీయ రగడ

మొదటి పేజీ తరువాయి

అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు.కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్–2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్–2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసరగా, సవాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్టాం÷–రగ్ కౌంటర్ ఇచ్చారు. 'మోదీ హామీల లెక్క తేల్చండి.. ఆ తర్వాత నా రాజీనామా గురించి మాట్లాడండి' అంటూ ప్రతి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ముందుగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దేశ ప్రజలకు ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి భారతీయుడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీలు ఎంతవరకు అమలయ్యాయో దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, ప్రతి ఖాతాలో రూ.15 లక్షల జమ వంటి కీలక హామీలు నెరవేర్చకపోయినా వాటిపై ఎవరూ ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. తన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కిషన్‌రెడ్డి ముందుగా వీటికి సమాధాని చెప్పాలని నిలదీశారు. ఎన్నికల హామీలు అమలు కాలేదనే కారణంతో ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడితే, తాను కూడా తన కేబినెట్‌ను రద్దు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సీఎం స్పష్టం చేశారు.

# సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

మొదటి పేజీ తరువాయి

కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ మైన్లను కాపాడుకోవడానికి హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మనం కలిసి పనిచేశాం. నేను ఎక్కడున్నా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాడాను. గతంలో మెడికల్ బోర్డు కోసం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడించిన చరిత్ర మనది. కానీ ఈ ప్రభుత్వంలో.. సర్వసాధారణంగా జరగాల్సిన పనుల కోసం కూడా కార్మికులు రో÷–డడెక్కి పోరాడాల్సి వస్తోంది అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ, హైదరాబాద్‌లలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులు తేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలు.. ఇక్కడికి వచ్చి కార్మికులకే వినతిపత్రాలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కవిత మండిపడ్డారు. ఐటీ సమస్యలను తీర్చడంలో, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడున్న కార్మికుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నారని.. కానీ వారి పిల్లల చదువుల కోసం సరైన స్కూళ్లు, వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులు లేవని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అన్నింటిలో ప్రైవేట్‌ను తీసుకొచ్చి వైద్యాన్ని ఖరీదు చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే.. కార్మికుల రక్షణ కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం 'తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం' అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చిందని కవిత ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ స్థాయిలో, జేబీసీసీ లో కార్మికుల హక్కుల కోసం హెచ్.ఎమ్.ఎస్. అధ్యక్షుడు రియాజ్‌తో కలిసి టిఆర్ఎస్. సంయుక్తంగా, రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీ స్థాపించాక సింగరేణిలో ఇదే తన మొదటి యాత్ర అని పేర్కొంటూ.. కార్మికుల దీవెనలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని కవిత కాంక్షించారు.

# ధాన్యం సేకరణలో కేంద్రం ప్రేక్షకపాత్ర

మొదటి పేజీ తరువాయి

కేంద్రం కేవలం మద్దతు ధరను ప్రకటించి, ఆ తర్వాత కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకుంటోందని ఆయన ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకే రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, అలా నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నా కూడా ఎందుకు తమపై ఇంత వివక్ష అని మంత్రి తుమ్మల ప్రశ్నించారు. మద్దతు ధర ప్రకటించిన అన్ని రకాల ధాన్యాలనూ సేకరించాల్సిన ప్రాథమిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పుకొంటూ, రాష్ట్ర రైతాంగాన్ని, ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కేంద్రం చేతులెత్తేసినా రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనకాడలేదని, ఇప్పటికే 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నతో పాటు, 2 లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలను రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ఈ ధాన్యం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా తీసుకోవాలని మంత్రి తుమ్మల డిమాండ్ చేశారు. కేంద్రం కొనుగోలు చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం రూ.4,000 కోట్లతో మొక్కజొన్న సేకరణ చేపట్టిందన్నారు. జొన్న కొనుగోలుకు రూ.1100 కోట్లతో ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మొక్కజొన్న, జొన్నలను వెంటనే పీఎస్ఎస్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. పిఎస్ఎస్ స్కీంలో ఉన్న శనగ, పొద్దుతిరుగుడు పంటలపై 25శాతం సీలింగ్ పరిమితిని 50 శాతంకు వెంటనే పెంచాలని మంత్రి డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడుతున్న కేంద్రం నుంచి ఎటువంటి సమాధానం లేదని విమర్శించిన మంత్రి తుమ్మల, రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రైతుల నుండి 9.57 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరించినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వంత నిధులతో రూ.4,000 కోట్ల వ్యయంతో మొక్కజొన్న కొనుగోలు చేపట్టిందన్నారు. అదేవిధంగా, రాష్ట్రంలో సాగవుతున్న జొన్న పంటను కూడా రూ.1,000 కోట్లతో సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. సేకరించిన మొక్కజొన్న నిల్వ కోసం మొత్తం 15.07 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు అవసరమవుతున్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 11.40 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే అందుబాటులో ఉందని, దీంతో ఇంకా 3.29 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు నిల్వ సామర్థ్యం అత్యవసరంగా అవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు అదనపు గోదాములను వెంటనే గుర్తించి, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం మొత్తం 3 కోట్ల గన్ని బ్యాగులు అవసరమవుతుండగా, ఇప్పటివరకు 2 కోట్ల గన్ని బ్యాగులు సరఫరా చేసినట్లు తెలిపారు. మిగిలిన ఒక కోటి గన్ని బ్యాగులు వెంటనే అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద హమాలీల కొరత లేకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన పంటను ఆలస్యం లేకుండా బరువు తూచి, గోదాములకు తరలించేందుకు తగిన సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి గోదాములకు పంట తరలింపులో ఎటువంటి ఆటంకాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులకు సూచించారు. మొక్కజొన్న, జొన్న పంటలను కేంద్ర ప్రభుత్వ ధర మద్దతు పథకం పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్రం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం పీఎస్ఎస్ పరిధిలో ఉన్న శనగ, పొద్దుతిరుగుడు పంటల కొనుగోలుపై అమలులో ఉన్న 25 శాతం సీలింగ్‌ను వెంటనే 50 శాతానికి పెంచాలని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రికి మరోసారి లేఖ రాస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర రైతుల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకెళ్లి, శనగ, పొద్దుతిరుగుడు కొనుగోలు పరిమితిని 50 శాతానికి పెంచించడంతో పాటు, మొక్కజొన్న, జొన్నలను పీఎస్ఎస్‌లో చేర్చేలా కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆ బాధ్యతల నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుని పనిచేస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతు సంక్షేమమే పరమావధిగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు.

# సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో చంద్రబాబు భేటీ

## టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, ఎఐపై చర్చ

- దాదాపు 30 నిముషాల పాటు ప్రధానితో బాబు భేటీ

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పెట్టుబడులు, సాంకేతిక రంగ సహకారం, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి కీలక అంశాలపైసిఎం చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధికి అవసరమైన టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో సహకారం అందించాలని సీఎం చంద్రబాబు సింగపూర్ ప్రధానిని కోరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. సింగపూర్ ప్రధాని అధికారిక నివాసంలో సుమారు 30 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో ముఖ్యంగా సెమీకండక్టర్ తయారీ ఎకోసిస్టమ్ అభివృద్ధి, నైపుణ్యాల పెంపు అంశాల్లో సింగపూర్ మద్దతు అవసరమని వివరించారు. అమరావతి సహా రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో అర్బన్ గవర్నెన్స్, నగర ప్రణాళిక, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వామ్యం కావాలని సీఎం కోరారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సింగపూర్ ప్రధాని ప్రత్యేక ఆసక్తి చూపించారు. విద్యా సంస్థలు, అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాల గురించి లారెన్స్ వాంగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో అమరావతి ప్రపంచ స్థాయి నివాసయోగ్య నగరాల సరసన నిలుస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్య రంగం అభివృద్ధి, జనాభా నిర్వహణకు సంబంధించిన చర్యలను కూడా వివరించారు. వ్యవసాయ రంగంపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయం చేస్తున్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. రాష్ట్రంలోని ఉద్యానవన, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమాణాల సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వ్యవస్థలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక అవకాశాలను మరింత విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్, సింగపూర్ కలిసి పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రం 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా తగ్గుదల, అందుబాటు గృహ నిర్మాణం, శిశువులు, చిన్నారుల సంరక్షణ వంటి సామాజిక అంశాలపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. సేవల రంగం తరహాలోనే తయారీ, సరఫరా గొలుసు (సప్లై చైన్) రంగాలు కూడా భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని ఇద్దరు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్?సింగపూర్ సంబంధాలు మరింత బలోపేతం కావడంతో పాటు పెట్టుబడులు, సాంకేతిక సహకారం, పట్టణాభివృద్ధి, వ్యవసాయ ఎగుమతుల రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని ఇరువురు నేతలు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా సింగపూర్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చంద్రబాబు ఓ పోస్టు పెట్టరు.

# తెలంగాణ బియ్యానికి విదేశీ డిమాండ్

మొదటి పేజీ తరువాయి

గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు. నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సాహకాలని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణను అధిక విలువ కలిగిన వరి ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. రైతు ఆదాయం పెంపు, మార్కెట్ అనుసంధానానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించామని అన్నారు. రైతులకు మెరుగైన ధరలు వచ్చేలా మార్కెట్ డిమాండ్ ఆధారిత వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు.

### తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

## రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

# తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# నగరశివారులో డ్రగ్స్ తయారీ గుట్టు రట్టు

## ముఠాను వలపన్ని పట్టుకున్న ఈగిల్ టీమ్

హైదరాబాద్ నగర శివారులోని అబ్దుల్లా పూర్‌మెట్‌లో అత్యంత ప్రమాదకరమైన ఎండీఎంఏ డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టును ఈగల్ టీం రట్టు చేసింది. సోమవారం డ్రగ్స్ తయారు చేస్తున్న నరేష్, మత్స్యగిరిలను ఈగల్ టీం అరెస్ట్ చేసింది. ఈ ముఠాలో సంతోష్ సింగ్ అలియాస్ రాజు అలియాస్ రాజేష్, విజయ్, అశ్విని పాఠక్ కీలక సభ్యులుగా ఉన్నారని ఈగల్ టీం తెలిపింది. అలాగే రూ.50 లక్షల విలువైన మెఫెడ్రోన్‌తోపాటు రసాయనాలను స్వాధీనం చేసుకుంది. రూ.50 లక్షల విలువైన ఆ ఫ్యాక్టరీని సీజ్ చేసింది. నరేష్, కీసర మత్స్యగిరిలు గత కొన్ని సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్నారని ఈగల్ టీం వెల్లడించింది. రసాయన శాస్త్రవేత్త నుంచి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా సభ్యులుగా వీరు ఎదిగారని తెలిపింది. గతంలో వీరు హత్యలు, దోపిడీలతోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని వివరించింది. చివరకు వీరు డ్రగ్స్ తయారీదారులుగా మారారని తెలిపింది. అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌లో ఈ ముఠా కీలకంగా వ్యవహరిస్తుందని వెల్లడించింది. గత ఆరు నెలలుగా వీరి కోసం గాలిస్తున్నామని చెప్పింది. 2015 నుంచి దేశవ్యాప్తంగా అక్రమ డ్రగ్స్ తయారీ కేంద్రాలను ఈ ముఠా ఏర్పాటు చేసి.. తన కార్యకలాపాలు కొనసాగిస్తుందని ఈగల్ టీం వివరించింది.

# గోల్కొండ హత్య కేసు ఛేదించిన పోలీసులు

## ప్రేమ వివాహం చేసుకున్నందుకు మసూద్ హత్య

నగరంలోని గోల్కొండలో సంచలనం సృష్టించిన హత్య కేసును పాతబస్తీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సహా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరిచారు. వారికి కోర్టు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ప్రేమ వివాహమే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసులు వెల్లడించారు. 2025, జనవరిలో రుక్సార్ బేగంను మసూద్ చాంది ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ వివాహాన్ని రుక్సార్ సోదరుడు జాహెద్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ఈ నేపథ్యంలో వారితో అతడు తరచూ ఘర్షణకు దిగేవాడు. జూన్ 12వ తేదీన సోదరి నివాసానికి తన బంధువులతో కలిసి వెళ్లి మసూద్‌పై జాహెద్ దాడి చేశాడు. ఇనుప రాడ్లు, కత్తులతో బలంగా దాడి చేయడంతో మసూద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ దాడిని మసూద్ తండ్రి షేక్ ఇస్మాయిల్ అడ్డుకోబోయాడు. దాంతో ఆయన కూడా తీవ్రంగా గాయపడ్డాడు. హత్యపై ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసీపీ సయ్యద్ ఫియాజ్ పర్యవేక్షణలో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో గోల్కొండలో వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఇనుప రాడ్, కత్తిని గోల్కొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాత కక్షలు, ప్రేమ వివాహమే ఈ హత్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# ఇరాన్‌తో శాంతి ఒప్పందంతో మార్కెట్లో మళ్లీ జోరు

## అమాంతంగా పెరిగిన బంగారం, వెండి ధరలు

దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండికి మళ్లీ గిరాకీ పెరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడం, చమురు ధరలు దిగిరావడం, రూపాయి విలువ బలోపేతం వంటి కారణాలతో ఈ లోహాల ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఇరాన్‌తో డీల్ కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో మూడు నెలలకు పైగా సాగిన యుద్ధానికి ముగింపు లభించినట్లయ్యింది. ఈ పరిణామాలతో ముడి చమురు ధరలు భారీగా దిగొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ 83 డాలర్లకు పడిపోయింది. అటు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 53 పైసలు బలపడి 93.65 వద్ద ట్రేడ్ అవుతోంది. సోమవారం హైదరాబాద్ లో 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,490 పలికింది. అటు వెండి ధర కూడా ఎగబాకింది. కేజీ వెండి ధర రూ.2.57లక్షలకు చేరింది. గతవారం ఒకదశలో బంగారం ధర రూ.1,50,000 కన్నా దిగువకు పడిపోయిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండికి డిమాండ్ పెరిగింది. స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 4,323 డాలర్లు, ఔన్సు వెండి ధర 70.38 డాలర్లకు చేరింది. గతవారం పసిడి ధర ఒక దశలో దాదాపు 4000 డాలర్లకు తగ్గింది. ఇక, కమొడిటీ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ.1,53,258గా ఉంది. వెండి ఫ్యూచర్స్ ధర రూ.2,52,383గా ట్రేడ్ అవుతోంది.

# 60 అడుగుల రహదారిపై ఆక్రమణలు తొలగించి డివైడర్ ఏర్పాటు చేయాలి: షౌకత్ అలీ మొహమ్మద్

**అంబర్పేట్, జూన్ 15: (95 న్యూస్ )**

అలీ కేఫ్ 'ఎక్స్' రోడ్స్ నుండి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ) ప్రధాన గేటు వరకు ఇటీవల నిర్మించిన 60 అడుగుల వెడల్పు రహదారిపై పెరుగుతున్న ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌ల కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీస్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్, అడ్వకేట్ షౌకత్ అలీ మొహమ్మద్ తెలిపారు. ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్, రామంతాపూర్ బైపాస్ ప్రాంతాల ప్రజల రాకపోకలకు కీలకంగా మారిన ఈ రహదారి ప్రారంభమైన కొద్దికాలానికే అనధికార ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌లతో కుచించుకుపోయిందన్నారు. 60 అడుగుల వెడల్పు కలిగిన రహదారి ప్రస్తుతం సుమారు 20 అడుగుల మేరకు మాత్రమే వినియోగంలో ఉండటంతో ట్రాఫిక్ రద్దీ పెరిగి



ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ముఖ్యంగా సాయంత్రం వేళల్లో వాహనదారులు, పాదచారులు, అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి రహదారిపై ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించడంతో పాటు అక్రమ పార్కింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు రహదారి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని షౌకత్ అలీ మొహమ్మద్ అధికారులను కోరారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి - 1950. జారీ కాబడిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్లో మార్పులు చేస్తూ పార్లమెంటులో చట్టం తేవాలి

**•ప్రతిపక్ష ప్రజాపక్ష సామాజికవేత మెహర్ బాబా వాసం!**

దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి 1950,లో జారీ కాపడిన రెసిడెన్షియల్ ఆర్డర్లో మార్పులు చేస్తూ పార్లమెంటులో చట్టం తెచ్చేలా బాధ్యత గల ప్రతి భారతీయ పౌరుడు స్పందించాలని మెహర్ బాబా కోరారు ప్రపంచ మేధావి,భారత రత్న డా"బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం నుండి రూపుదిద్దుకున్న మహోన్నతమైన మన భారత రాజ్యాంగం ప్రకారం మన దేశం లౌకిక విధానంతో కూడిన ప్రజాస్వామ్య దేశమని,ఇక్కడ ఎవరికి నచ్చిన మతాన్ని లేదా ఆచార వ్యవహారాలను వారి ఇష్ట ప్రకారం అనుసరించుకోవచ్చని ప్రపంచ దేశాల ముందు గొప్పలు చెప్పుకుంటాం. కానీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341(1) ప్రకారం రాష్ట్రపతికి గల విశేష అధికారాలతో షెడ్యూల్ కులం వారి హక్కులను హరిస్తూ 1950,లో జారీ కాబడిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను సమర్థిస్తూ,1977,వ సంవత్సరం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 341,షెడ్యూల్ కులాల వారికి మతమార్పిడి విషయంలో సహాయ పడదని,సదరు జీవో కులశీ ఆధారంగా ఏదైనా ఆర్థిక ప్రయోజనాలు పొందడానికి మాత్రమే వారికి ఉపకరిస్తుందంటూ ఇటీవల సుప్రీంకోర్టు వారు చింతాల ఆనంద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్



కేసులో ఇచ్చిన తీర్పు తమ ఇష్ట ప్రకారం క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్న షెడ్యూల్ కులాల వారికి రాజ్యాంగ బద్ధంగా ఆర్టికల్ 25 - 28 ప్రకారం వారికి లభించిన హక్కులను పూర్తిగా హరించి వేస్తుందని సుప్రీంకోర్టు తీర్పును పునర్ : పరిశీలన చేయవలసిన అవసరం ఉందని సామాజికవేత్త మెహర్ బాబా తెలిపారు.

ఇప్పటికే సుప్రీంకోర్టు వారు ఇచ్చిన తీర్పును అడ్డుపెట్టుకొని షెడ్యూల్ కులాల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొంది క్రిస్టియానిటీని పాటిస్తున్న దళిత క్రైస్తవులను కొంతమంది మత మరియు కుల చాందసవాదులు మీ ఉద్యోగాలు ఊడిపోతాయంటూ బ్లాక్మెయిల్ చేస్తూ ఉండడంతో అనేక మంది దళిత క్రైస్తవులలో అభద్రతాభావంతో కూడిన భయాందోళన నెలకొందని, భారతదేశం సంపూర్ణమైన లౌకిక దేశమని రుజువు చేసుకోవాల్సిన అవసరం బాధ్యత గల ప్రతి భారతీయ పౌరుడు పైన ఉందని మెహర్ బాబా తెలిపారు.

అనాలోచితంగా 1950,వ సంవత్సరంలో జారీచేసిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్లో మార్పులు చేస్తూ భారతదేశంలోని దళిత క్రైస్తవుల రాజ్యాంగపరమైన హక్కులను కాపాడే విధంగా పార్లమెంట్లో చట్టం చేయవలసిన అవసరం ఉందని,లేనియెడల మన దేశాన్ని లౌకిక దేశంగా చెప్పుకోవటానికి సిగ్గుపడాల్సి వస్తుందని,ప్రెసిడెన్షియల్ ఆర్డర్ మార్పు కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మన దేశంలోని మేధావులు,కుల,మత మరియు రాజకీయాలకతీతంగా అన్ని రంగాలలోని ప్రముఖులు స్పందించి, ముందుండి

ఈ ఉద్యమాన్ని నడిపించాలని దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ప్రతిపక్ష,ప్రజాపక్ష, సామాజిక వేత,మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,మెహర్ బాబా వాసం కోరారు

# కీసర ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మరోసారి ప్రజావాణిలో వినతి

**•స్నానాల గదుల పూర్తి, హైమాస్ట్ లైట్లు, తాగునీరు, వేయిటింగ్ రూమ్ ఏర్పాటుకు మాజీ వార్డ్ సభ్యుడు తుడుం శ్రీనివాస్ విజ్ఞప్తి**

కీసర డివిజన్-1 పరిధిలోని కీసర గ్రామ ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో మరోసారి వినతి పత్రం సమర్పించారు.

స్మశాన వాటికలో అసంపూర్తిగా ఉన్న స్నానాల గదులను పూర్తి చేయడంతో పాటు మహిళలు, ప్రజలు గౌరవప్రదంగా వినియోగించుకునే విధంగా అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు



చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



అంత్యక్రియలకు వచ్చే ప్రజల కోసం వేయిటింగ్ రూమ్, తాగునీటి వసతి, డ్రైనేజీ, శానిటేషన్ వంటి ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున హైమాస్ట్ లైట్లను తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

గత మూడు నెలలుగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్న తుడుం శ్రీనివాస్, అధికారులు స్మశాన వాటికను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ లో మొక్కలు నాటిన ప్రముఖ నాయకులు

జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, జనార్దన్ హిల్స్ కాలనీ పార్క్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ,పార్క్ ను సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని ,కాంక్రీట్ కిరణ్యం లో పార్క్ లు ఎంతగానో తోడ్పడతాయి అని, కాలనీ వాసులకు చక్కటీ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, పార్క్ లో సేదతిరడానికి మరియు వాకింగ్ కు వచ్చే కాలనీ వాసులకు, ప్రజలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఆటవిడుపు స్థలంగా ఉపయోగపడుతుంది అని, పార్క్ ను అందరూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా మొక్కలు నాటాలని ,మొక్కలు నాటి వాటిని



సంరక్షించాలని,మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలిఅని, ,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని , మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని ,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని, మొక్కలు నాటాడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఏం నారాయణ రావు, జీ. వెంకటరమణ, డి.ఆర్. సుధాకర్, బీ. రామకృష్ణ రాజు, రత్న, కుముదిని, రష్మీ, రాధిక, కృష్ణ రావు, శ్రీ లక్ష్మి, యశ్వంత్, అబ్దుల్ కరీం, రాహుల్, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు సిరిసిల్ల పూర్ణయ్య గుండె పోటు తో మృతి

**95న్యూస్ చేగుంట ప్రతినిధి 15/06/26**



చేగుంట మండలంలోని చందాయిపేట వాస్తవ్యుడు సిరిసిల్ల పూర్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా సేవలందించి, ఎంతోమంది విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర వహించిన సిరిసిల్ల పూర్ణయ్య ఆదివారం నాడు గుండె పోటు తో స్వర్గస్తులయ్యారు. వారి మృతి పట్ల చందాయిపేట సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయి బాబా, ఉప సర్పంచ్ పబ్బ నగేష్, డి సి సి మెదక్ కార్యదర్శి బుడ్డ భాగ్య రాజ్,మాజీ సర్పంచులు స్వర్ణలత, లావణ్య గౌడ్,ముత్యాలు, మాజీ ఎంపిటిసి పబ్బ శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోజామిల్, ఉపాధ్యాయ సంఘ నాయకులు చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి, చల్లా రామకృష్ణ, సిద్ధిరాములు, ఆకుల సుజాత,వెంకట్ రెడ్డి పూర్వ ఉపాధ్యాయులు రమేష్ గౌడ్, రాజేశ్వర్, వీరయ్య, పూర్వ విద్యార్థులు నిరుడి కిష్టయ్య, సుదర్శన్, శోభన్, మచ్చ శ్రీనివాస్, సలీం, సహదేవ్, ఆది సురేందర్, జయ రాములు గౌడ్, శంకర్ గౌడ్, వెంకటేష్, బుడ్డ ప్రదీప్ తదితరులు సిరిసిల్ల పూర్ణయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# 8వ వార్డులో పుస్తకాల పంపిణీ

**వార్డ్ కౌన్సిలర్ అభిబ్ ఉన్నిసా అయూబ్**



**95 న్యూస్ పరిగి**

మనబడి కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో సోమవారం కిష్టమ్మ గుడి తాండ ప్రైమరీ స్కూల్లో వార్డ్ కౌన్సిలర్ అభిబ్ ఉన్నిసా అయూబ్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. చదువుకున్న ప్రతి విద్యార్థి ఉన్నతమైన భవిష్యత్తును సొంతం చేసుకోవాలని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ సిబ్బంది, తండావాసులు పాల్గొన్నారు.

# ఎస్ఐర్ కార్యక్రమంలో -ఓటరు జాబితాలో పేర్లు పరిశీలించుకోవాలి ఈరోజు సీతాఫల్మండిలో జి.చంద్రశేఖర్ అన్న గారి గల్లీలో ప్రోగ్రాం కంప్లీట్ చేశారు





సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఎస్ఐర్ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయిలో ఓటరు వివరాల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.చంద్రశేఖర్ వార్డ్ సభ్యుడు, ఓటరు నమోదు, వివరాల సవరణలు, కొత్త ఓటర్ల నమోదు అంశాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి జి.చంద్రశేఖర్ చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజాసుందర్ అన్న,మరిపల్లి రవి, నవీన్ చారి, సరోజినీ అమ్మ, వినోద్, కిరణ్, బాలాజీ, అజ్గర్ అలీ, సద్దాం, జియా బాయ్, ఈ కార్యక్రమంలో జిఎస్ఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఇగ్నో నూతన ప్రవేశాల దరఖాస్తుకు చివరి తేదీ జులై 15

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) జులై -2026 సెషన్ కి సంభందించిన వివిధ మాస్టర్, బ్యాచిలర్ డిగ్రీ, పి.జి. డిప్లొమా,డిప్లొమా మరియు సర్టిఫికెట్ ప్రోగ్రాములకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో హైద్రాబాద్ రీజనల్ సెంటర్ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్.వై. వెంకటేశ్వర్లు, లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. అరుణా డి.హెచ్.రావు, ఇగ్నో స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ యస్.వి. రమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఇగ్నో టర్మ్ ఎండ్ పరీక్షల నిర్వహణ తీరును డాక్టర్. వెంకటేశ్వర్లు పర్యవేక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇగ్నో దేశంలో నిరఫ్ ర్యాంకింగ్స్ లో అత్యుత్తమ ర్యాంకింగ్ తో అత్యుత్తమ ఓపెన్ యూనివర్సిటీ కేటగిరిలో మొదటి ర్యాంకులో నిలిచిందని, ఇగ్నోలోని పలు ప్రోగ్రాములతో పలు ఉపాధి, ఉద్యోగ

# ఎల్కతుర్తి బీసీ కాలనీలో ఫ్రీ ప్రైమరీ స్కూల్ ఘనంగా ప్రారంభం

- విద్యాభివృద్ధికి ప్రాథమిక విద్య ఎంతో కీలకం:ఎంఈవో సత్యనారాయణ
- ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం: సర్పంచ్ లావణ్య

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సోమవారం ఫ్రీ ప్రైమరీ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారి (ఎంఈవో) చదువుల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లావణ్య సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంఈవో చదువుల సత్యనారాయణ, చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రాథమిక విద్య ఎంతో కీలకమని అన్నారు. ఫ్రీ ప్రైమరీ కేంద్రంలో పిల్లలకు ఆటపాటలు, కథలు, సృజనాత్మక



కార్యకలాపాల ద్వారా బోధన అందిస్తారని తెలిపారు. చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ఫ్రీ ప్రైమరీ కేంద్రానికి పంపించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఆయన సూచించారు. విద్యతో పాటు పిల్లల మానసిక, శారీరక వికాసానికి అవసరమైన అన్ని చర్యలు కేంద్రంలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని చెప్పారు. విద్యార్థుల హాజరు పెరగడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పిల్లలు ఆనందంగా నేర్చుకునే విధంగా విద్యా కార్యక్రమాలు రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, సీఆర్పీ రాజు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్రీ ప్రైమరీ సెంటర్ ప్రారంభంతో గ్రామంలోని చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందుబాటులోకి రావడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృద్ధికి ఈ కేంద్రం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి జన్మదిన వేడుకలు

కూకట్పల్లి కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందాలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.
పలువురు వక్తలు మాట్లాడుతూ మందాలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మందాలపు మందాలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు మందాలపు సాయిబాబు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# అమ్మవారి ఆజ్ఞతో ప్రారంభమైన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు

- మేళతాళాల నడుమ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు
- భక్తుల సమక్షంలో తొలి రోజు ధార్మిక వేడుకలు
- యాగశాల ప్రవేశంతో ప్రారంభమైన మూడు రోజుల మహోత్సవం
- జలాధివాసంతో ముగిసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ తొలి రోజు కార్యక్రమాలు
- ప్రత్యేక పూజలు, హోమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి
- ధ్వజస్తంభ ప్రతిష్ఠకు భారీ ఏర్పాట్లు
- ప్రముఖుల పాల్గొనికతో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ
- ఆలయంలో మూడు రోజుల ధార్మిక ఉత్సవాలకు శ్రీకారం





వరంగల్ మహానగరంలోని ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దాతలు జారతి వెంకటేశ్వర్లు, గోపాల విజయకుమార్, పుప్పాల శివశంకర్, మూల రాంమూర్తి, బొమ్మగాని కృష్ణమూర్తి, పురం సతీష్ కుమార్‌లు మేళతాళాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారి ఆజ్ఞ స్వీకరించారు. అనంతరం పూర్వాంగ విధులు నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు. సర్వతోభద్ర మండలం సహా వివిధ మండలాలను రచించి దేవతాహ్వానం జరిపారు. తదుపరి మూలమంత్రానుష్ఠాన హోమాలు, కుటీర హోమం నిర్వహించి జలాధివాసంతో తొలి రోజు కార్యక్రమాలను ముగించినట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ హరివెంకటరామ ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి రామల సునీత పర్యవేక్షించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతికుమార్, అనంతుల శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి...

- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత..

మిర్యాలగూడ పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలలో విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ నోటు పుస్తకాలు మరియు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతంగా అక్రమ ఫీజులు వసూలు చేయడం నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం మరియు ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం మాల మహానాడు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు,ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైన రోజునే ప్రైవేట్ పాఠశాలల



యాజమాన్యాలు అక్రమాలకు తెర లేపడం విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించడం ఇంతకన్నా దుర్మార్గం ఇంకెక్కడ ఉంటుందని అన్నారు,మిర్యాలగూడ పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు పాఠశాలలో అడ్మిషన్ పొందడానికి సుమారు 3000 నుండి 5వేల రూపాయల వరకు వసూలు చేయడం మరియు మా స్కూల్లోనే నోట్ బుక్స్ పాఠ్య పుస్తకాలు యూనిఫాం కొనాలి అని యాజమాన్యాలు డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు,ప్రైవేటు పాఠశాలల అక్రమ ఆగడాలు జరుగుతున్న క్రమంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని తక్షణమే ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్,మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్,మాల మహానాడు మిర్యాలగూడ యువజన విభాగం అధ్యక్షులు బైరం క్రాంతి కుమార్,బైరం లక్ష్మీనారాయణ,బీసీ సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు బట్టి విక్రమార్క గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరావు
మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, నర్రా రాము, అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళపల్లి రమేష్ గౌడ్,



బండారు నాగేశ్వరరావు, మామిడి పుల్లారావు, రసమళ్ళ రాము యూత్ నాయకులు గాడి విజయ్,జమిర్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి.



- రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ (ఆర్టిఐఏఎస్)-రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్

రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే "ఫీజుల నియంత్రణ చట్టం" తీసుకురావాలని ఆర్టిఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ... ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు. విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి,కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు.



ప్రభుత్వ అనుమతులు లేకుండా, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,టై,బెల్ట్,మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయని మండిపడ్డారు. బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని అన్నారు. కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు,యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను,నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి. సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి,తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయు ధ్యేయం

- యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ
- టి యు డబ్ల్యూ జే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్.



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు. సోమవారం రోజున మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించిన సందర్భంగా అధ్యక కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ...
జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా ఐజేయు సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, మహమ్మద్ అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బొసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్,రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని భూధర్పేట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అధికారులు, నాయకులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే మనిషికి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. ప్రజల మనుగడకు చెట్లు ఉండాలి కాబట్టి ప్రభుత్వం రోడ్ల వెంబడి కానీ ఊర్లలో కానీ పండ్ల చెట్లు, వేప చెట్టు ఎక్కవగా పెంచేలా చూడాలన్నారు. కార్యదర్శి గిరి, సత్యనారాయణ, వార్డు సభ్యులు పసునోజు వాణి పురుషోత్తం, ముదికొండ కవిత రమేష్, నాయకులు చిమ్ముల తిరుపతి రెడ్డి, వెంకట్, ఎన్ఆర్జిఎస్ మెట్ మంజుల, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ శంకర మహామాయ దేవాలయంలో విశేష పూజలు...

ఉప్పల్ నియోజకవర్గంలోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లోఅధిక జేష్ఠ మాస అమావాస్య సందర్బంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి, శ్రీను,మధు,,పవన్,చోల్లేటి ,శ్రీధర చారి పాలేర్ల గోపి,పాలకూర్ల శ్రీను, తీగ విట్టల్ రావు, శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మండుముల అంజిరెడ్డి,మామిళ్ళ మల్లేష్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్,నర్సింహా రెడ్డి,అభిరామ్,గుమిడెల్లి నర్సింగ్ రావు, బూతుకూరి సాయి కుమార్ గౌడ్,నవీన్,ముదుగొండ రావి,,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా రావు,కొత్తకొండ రమేష్,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్ చారి,నవీన్ గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవాని శంకర్,సంతోష్ కుమార్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.





# మెట్రో రెండవ దశకి అనుమతి దక్కకపోవడం రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనం -కేటీఆర్

- తనపై వేలాడుతున్న ఓటుకు నోటు కేసు వల్లనే కేంద్రాన్ని ప్రశ్నించలేని అసమర్ధతలో రేవంత్ రెడ్డి
- 71సార్లు ఢిల్లీకి వెళ్లిన బిజెపి రేవంత్ రెడ్డిని దేకడం లేదు
- తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధానిని ప్రశ్నించలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి
- ప్రధానిని ప్రశ్నించలేకనే ప్రతిపక్షంపై నిందలు వేసే నీచ ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు
- మెట్రో రెండో దశను సాధించడంలో అట్టర్ ఫ్లాప్ అయినందుకు, మొదటి దశను ఆగం చేస్తున్నందుకు సీఎం వెంటనే ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- హైదరాబాద్ మెట్రో రైల్ పూర్తి చేసిన ఘనత ముమ్మాటికి కెసిఆర్ దే
- 28 శాతం మెట్రో పనులు కూడా పూర్తి చేయకుండా ప్రాజెక్టును చిక్కుల్లో వదిలేసిన నాటి కాంగ్రెస్
- 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కేసీఆర్ గారు చొరవ తీసుకుని 72 శాతం పనులను పూర్తి చేశారన్న కేటీఆర్
- కేవలం తన స్వార్ధ ప్రయోజనాలకోసం ఉనికిలో లేని ఊహ నగరానికి మెట్రో రెండో దశను రేవంత్ రెడ్డి ప్రతిపాదించాడు
- కానీ గత ప్రభుత్వం ట్రాఫిక్ రద్దీ... నగర విస్తరణ... ప్రజల రోజు వారి అవసరాల కోసం మెట్రో రెండో దశను ప్రతిపాదించింది
- 71 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినప్పటికీ, తన 'బడేభాయ్'ని మెప్పించి ప్రాజెక్టును ఒప్పించలేకపోవడం రేవంత్ రెడ్డి చేతకానితనానికి, దద్దమ్మ పాలనకు నిలువెత్తు నిదర్శనం
- ఎల్ అండ్ టీపై బెదిరింపులు - ఆస్తుల కొల్లగొట్టే కుట్ర వల్లనే ఎల్ అండ్ టి పారిపోతున్నది
- ఎల్ అండ్ టీపై బెదిరింపులతో మెట్రో రైల్ ఆస్తులు కొల్లగొట్టే కుట్ర
- సీఎంపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టును కేంద్రం నుంచి సాధించలేక, తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి ఇన్ని కుప్పిగంతులు తొక్కుతున్నారని, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తన అసమర్థతను దాచుకోవడానికి అనేక అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. యూపీ, అహ్మదాబాద్, వైజాగ్ వంటి నగరాలకు కేంద్రం మెట్రోలను మంజూరు చేస్తుంటే, హైదరాబాద్‌కు ఎందుకు తీసుకురాలేకపోయారో ముందుగా ప్రజలకు జవాబు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం మెట్రో రెండవ దశకి అనుమతి దక్కకపోవడం అన్నారు. 71 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినప్పటికీ, మీ 'బడేభాయ్'ని మెప్పించి ప్రాజెక్టును ఒప్పించలేకపోవడం మీ చేతకానితనానికి, దద్దమ్మ పాలనకు నిలువెత్తు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రం ప్రతిపాదించిన మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వని కేంద్రం పైన ముఖ్యంగా ప్రధానమంత్రిని విమర్శించే సత్తా ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు అన్నారు. తనపై నమోదైన ఓటుకు నోటు కేసు ఉచ్చు బిగుస్తుందనే భయంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకే కేంద్రంలోని బిజెపిని కాకుండా తెలంగాణలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని విమర్శించి ప్రజలను తప్పుదోవ పట్టించే నీచమైన ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. బిజెపితో రేవంత్ రెడ్డికి ఉన్న లోపాయికారి ఒప్పందం వల్లనే ఎన్నిసార్లు ఢిల్లీ పర్యటనలు చేసినా...పట్టించుకోవడం లేదన్నారు. ఈ అంశంలో రేవంత్ రెడ్డి తన చేతగానితనానికి హైదరాబాద్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సమర్థవంతమైన నాయకుడు ఉంటే గతంలో కేసీఆర్ పాలనలో అనుమతులు, రుణాలు శరవేగంగా ఎలా వచ్చాయో, మీ దిక్కుమాలిన పాలనలో అవి ఎందుకు ఆగిపోయాయో ప్రజలకు అర్థమవుతోందని పేర్కొన్నారు.

ఢిల్లీకి పోతే 'చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్ని చూస్తున్నట్టుగా' చూస్తున్నారని మీరే చెప్పుకున్నప్పుడే మీ నిజస్వరూపం బయటపడిందని, బీఆర్ఎస్ పైన, కేసీఆర్ గారి పైన పడి ఏడవడం తప్ప మీకు ఏ పని చేతకాదని నాలుగు కోట్ల తెలంగాణ సమాజానికి అర్థమైందని కేటీఆర్ అన్నారు. కేంద్రం నుంచి నిధులు రాకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని చెప్పడం అంటే, మోదీ కన్నా కేసీఆర్ పవర్ ఫుల్ అని పరోక్షంగా ఒప్పుకున్నట్లే కదా అని ఎద్దేవా చేశారు. మెట్రో రెండో దశను సాధించడంలో అట్టర్ ఫ్లాప్ అయినందుకు, మొదటి దశను ఆగం చేస్తున్నందుకు సీఎం వెంటనే ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని, లేకపోతే 'మినీ ఇండియా' లాంటి హైదరాబాద్‌లో మీకు, మీ పార్టీకి పుట్టగతులు ఉండవని కేటీఆర్ హెచ్చరించారు.

హైదరాబాద్ మెట్రో రైల్ పూర్తి చేసిన ఘనత ముమ్మాటికి కెసిఆర్ దే

నాడు కాంగ్రెస్ పాలనలో 28 శాతం మెట్రో పనులు కూడా పూర్తి చేయకుండా ప్రాజెక్టును చిక్కుల్లో వదిలేసిన పరిస్థితుల్లో, 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కేసీఆర్ గారు చొరవ తీసుకుని 72 శాతం పనులను పూర్తి చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్రం సహకరించకపోయినా, రుణాలు సాధించి మెట్రోను పరుగులు పెట్టించిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని స్పష్టం చేశారు. మూడేళ్లలో మెట్రో నిర్మాణాన్ని పూర్తి చేసి, నిత్యం ఐదు లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నామంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వ సమర్థత అని, అటువంటి మెట్రోపై పనికిరాని చెత్తవాగుడు వాగడం సరికాదని ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ పట్ల అద్భుతమైన విజయంతో అనేక ప్రణాళికలను గత ప్రభుత్వం రూపొందించింది అన్నారు. రేవంత్ రెడ్డి మాదిరి స్వార్థ ప్రయోజనాల కోసం అసలు ఉనికిలో లేని ఊహాజనిత నగరానికి మెట్రో తీసుకువెళ్లాలన్న మాదిరి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించలేదు అన్నారు. కేవలం ప్రజల ప్రయోజనాలు సౌకర్యం కోసమే దృష్టిలో ఉంచుకొని మెట్రో ఫేజ్-2ను ఆరు కారిడార్లు, 72 స్టేషన్లతో 76.4 కిలోమీటర్ల మేర డిజైన్ చేసింది కేసీఆర్ గారేనని, నలుదిశలా ఆరు రద్దీ రూట్లలో ప్రణాళికలు రచిస్తే, వాటిని పనికిరాని రూట్లు అంటూ ప్రజల్ని అవమానిస్తారా అని సీఎంను కేటీఆర్ నిలదీశారు. రెండున్నరేళ్లలో ఫేజ్-2ను అటకెక్కించడం మీ వైఫల్యమని, అధికారంలోకి రాగానే శంషాబాద్ మెట్రోను రద్దు చేసిన ద్రోహం మీదేనని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఎల్ అండ్ టీపై బెదిరింపులు - ఆస్తుల కొల్లగొట్టే కుట్ర వల్లనే ఎల్ అండ్ టి పారిపోతున్నది

మెట్రో ఫేజ్-2కు ఎల్ అండ్ టీ సంస్థ అంగీకరించలేదని ఎందుకు బుకాయిస్తున్నారని ప్రశ్నించిన కేటీఆర్, ఏకంగా ఎల్ అండ్ టీ సీఎఫ్ఓ నే బెదిరించి, పారిశ్రామికవేత్తల తలకు తుపాకీ పెట్టినట్లుగా భయభ్రాంతులకు గురిచేసి పారిపోయేలా చేసింది మీరే కదా అని ఆరోపించారు. 30 వేల కోట్ల మెట్రో ఆస్తులను, నడిబొడ్డున ఉన్న మెట్రో భూములను కొల్లగొట్టేందుకే సంస్థను వెళ్లగొట్టే కుట్ర చేశారని ఆయన మండిపడ్డారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం కాసుల కక్కుర్తి కోసం హైదరాబాద్ మెట్రో రైల్ భవిష్యత్తును రేవంత్ రెడ్డి పణంగా పెడుతున్నారన్నారు.

# అంబర్‌పేట్ ప్రజల పాత్ర ఎంతో గొప్పది.

**అంబర్పేట్ లో జరిగిన బీజేపీ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ?కేంద్ర బొగ్గు ఆ గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి**




2004లో తెలంగాణ నుంచి భారతీయ జనతా పార్టీ జెండాను గౌరవప్రదంగా ఎగురవేసిన ఏకైక ఎమ్మెల్యేగా నన్ను అంబర్‌పేట్ నుంచి గెలిపించి, పార్టీకి తలెత్తుకుని నిలబడే అవకాశం కల్పించింది అంబర్‌పేట్ ప్రజలే. అందుకు అంబర్‌పేట్ ప్రజలకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాన ని పేర్కొన్నారు 2009లో తెలంగాణలో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు గెలిచినప్పుడు కూడా అంబర్‌పేట్ ప్రజల పాత్ర ఎంతో గొప్పది. మీ కష్టం, మీ శ్రమ, మీ అంకితభావంతో పార్టీ ఆ రోజు తలెత్తుకుని నిలబడగలిగింద ని అన్నారు నరేంద్ర గారు, ఆ తర్వాత దత్తాత్రేయ గారు, నన్ను కూడా మీరు ప్రేమతో, ఆదరణతో గెలిపించిన విషయాన్ని నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను.ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మన ప్రాంతం నుంచి మూడు డివిజన్లలో విజయం సాధించాం. మొదటి నుంచి కూడా అంబర్‌పేట్ భారతీయ జనతా పార్టీకి బలమైన అడ్డాగా నిలిచింది.ఒకప్పుడు వర్షం వస్తే అంబర్‌పేట్, బాగ్ అంబర్‌పేట్, బర్కత్‌పురా, కాచిగూడ ప్రాంతాల్లో తీవ్ర నీటి సమస్యలు ఉండేవి. ప్రభుత్వం మనది కాకపోయినా, ప్రజల సహకారంతో, అప్పటి ముఖ్యమంత్రులను ఒప్పించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశాం.అని చెప్పారు అంబర్‌పేట్‌లో 21 పక్కా ప్రభుత్వ పాఠశాల భవనాలు నిర్మించాం. రాష్ట్రంలోనే ఉత్తమ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో అంబర్‌పేట్ ఒకటి. ఈరోజు కూడా మన ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు దొరకని పరిస్థితి ఉంది. పాఠశాలల్లో ఫర్నిచర్, స్మార్ట్ క్లాసులు ఏర్పాటు చేశాం. ప్రభుత్వ పాఠశాలల నాణ్యత పెరగడంతో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మూతపడగా, అక్కడి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు.అంబర్‌పేట్ నియోజకవర్గంలో వందకు పైగా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాం. గోల్నాకలో మూడు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి అత్యాధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేశాం.అని తెలిపారు రాష్ట్రంలోనే సొంత భవనం కలిగిన ఏకైక బీసీ హాస్టల్‌ను అంబర్‌పేట్‌లో నిర్మించాం.మూడు దోబీ ఘాట్లను అభివృద్ధి చేశాం. రూ. 360 కోట్లతో ఐదు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశాం. రాబోయే అనేక సంవత్సరాల వరకు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముందుచూపుతో ఈ పనులు చేపట్టాం.అని బాగ్ అంబర్‌పేట్, బర్కత్‌పురా తదితర ప్రాంతాల్లో అనేక పార్కులు అభివృద్ధి చేశాం. నలభై ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మించింద ని వెల్లడించారు కాచిగూడ, నల్లకుంట ప్రాంతాల్లో లైబ్రరీలకు సొంత భవనాలు నిర్మించాం. అంగన్‌వాడీ కేంద్రాలు, బస్తీ దవాఖానాలను అభివృద్ధి చేశాం. కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా బస్తీ దవాఖానాల అభివృద్ధి కొనసాగుతోంద ని అన్నారు శ్మశాన వాటికల అభివృద్ధి, పేదల గృహ నిర్మాణ కార్యక్రమాలు కూడా చేపట్టాం. గోల్నాక, నల్లకుంట, బాగ్ అంబర్‌పేట్ ప్రాంతాల్లో హౌసింగ్ స్కీమ్స్ నిర్మించాం. కానీ బీఆర్ఎస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క ఇల్లైనా నిర్మించి చూపించాలని నేను సవాల్ విసురుతున్నాన ని అన్నారు అంబర్‌పేట్ మహంకాళి దేవాలయం ఎదుట ఫ్లైఓవర్ కింద రోడ్డు నిర్మాణం చేపడుతుంటే, కొంతమంది మజ్లిస్ నాయకులు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో కుమ్మక్కై అక్కడ చెత్తకుప్ప, మట్టికుప్పలను తొలగించకుండా అడ్డంకులు సృష్టించారు. మూడు సంవత్సరాలుగా ఒక చెత్తకుప్ప, ఒక మట్టికుప్ప కోసం పోలీసులు బందోబస్తు నిర్వహించడం దురదృష్టకరం.అని కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన నిధులు తీసుకున్నప్పటికీ, పనులు పూర్తి చేయకుండా ఇప్పుడు మోదీ గారికి, బీజేపీకి పేరు వస్తుందనే ఉద్దేశంతో రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు. అంబర్‌పేట్‌లో అభివృద్ధి కనిపించకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు.ఈ సమస్యపై నేను కేసీఆర్ గారికి, రేవంత్ రెడ్డి గారికి లేఖలు రాశాన ని అందరూ అంగీకరిస్తామని చెబుతున్నారు, కానీ పని మాత్రం జరగడం లేదు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు కలిసి పోరాటం చేయాలి.ఫ్లైఓవర్ కింద బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని ప్రయత్నిస్తున్నాం. అయినప్పటికీ చెత్తకుప్ప, మట్టికుప్ప తొలగింపులో అడ్డంకులు కొనసాగుతున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఏదైనా అవాంఛనీయ పరిస్థితి తలెత్తితే దానికి బాధ్యత కేటీఆర్ రేవంత్ రెడ్డి గారిదేనని స్పష్టం చేస్తున్నాను.రేవంత్ రెడ్డి బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దానికి కారణంగా మెట్రో రెండో దశ ప్రాజెక్టును ప్రస్తావిస్తున్నారు. మొదటి దశ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అందించింది. మోదీ గారే మొదటి దశ మెట్రోను ప్రారంభించారు. ఇప్పుడు రెండో దశ మెట్రోకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింద ని మేము యాభై శాతం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. మరి రాజీనామా ఎందుకు చేయాలిఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ గార్లు ఇచ్చిన హామీల ఆధారంగానే ప్రజలు ఓట్లు వేశారు. కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద ని పేర్కొన్నారు బీసీలకు లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పారు. ఆ నిధులు ఎక్కడ బీసీల అభివృద్ధికి ఏమి చేశారు సమాధానం చెప్పాలి.దళిత కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున అందిస్తామని చెప్పారు. ఒక్క కుటుంబానికైనా ఇచ్చారా దళితులను మోసం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాల ని డిమాండ్ చేశారు నిరుద్యోగులకు నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. రెండున్నర సంవత్సరాలుగా ఎంతమందికి ఇచ్చారో ప్రజలకు చెప్పాలి. జాబ్ క్యాలెండర్ లేదు, నియామకాలపై స్పష్టత లేదు. 2024 డిసెంబర్ నాటికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేరలేద ని మండిపడ్డారు తెలంగాణ మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రెండున్నర సంవత్సరాలుగా ఎందుకు ఇవ్వడం లేదు ఆడబిడ్డలకు స్కూటర్లు ఇస్తామని చెప్పారు, ఎంతమందికి ఇచ్చారు పెళ్లి చేసుకునే యువతులకు తులం బంగారం ఇస్తామని చెప్పారు, ఎందుకు అమలు చేయలేదువిద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా ఇస్తామని, చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రకటించిన ఆ హామీ ఏమైంది తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో ఎందుకు ఆటలాడుతున్నారురైతుల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు భారీగా నిధులు అందిస్తోంది. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉంద ని సన్నబియ్యం పంపిణీలో కూడా కేంద్ర ప్రభుత్వమే ప్రధాన భారం భరిస్తోంది.ఎన్నికల సమయంలో క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత మాట మార్చారు. అన్ని ధాన్యాలకు ఇస్తామని చెప్పి, ఆ తర్వాత ఒక రకానికి మాత్రమే పరిమితం చేశారు. అది కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేద ని విమర్శించారు కౌలు రైతులకు ఎకరానికి రూ. 12,000 ఇస్తామని, రైతు కూలీలకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. కానీ ఎవరికీ ఇవ్వలేదు. రైతులు, రైతు కూలీలకు చేసిన అన్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.అదేవిధంగా హైదరాబాద్‌లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం.అని చెప్పారు తెలంగాణ ప్రజలు, హైదరాబాద్ ప్రజలు, అంబర్‌పేట్ ప్రజలు ఈ పరిస్థితులను ఆలోచించాలి. హైదరాబాద్‌ను రక్షించుకోవాలి. భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరుతున్నాను.

# ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది

రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 99 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి.






99 రోజుల యాక్షన్ ప్లాన్లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేకపోయాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు.

వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు.

ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే సమీక్ష జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలకు రాష్ట్ర స్థాయి నుంచి ప్రతి జిల్లాకో సీనియర్ ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించి, ఆ జిల్లాకు పంపించాలని చెప్పారు. స్పెషలాఫీసర్ ఆ జిల్లా కలెక్టర్ కలిసి అన్ని విభాగాల్లో 99 రోజుల పాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ పథకాలపై వచ్చిన స్పందనలన్నింటినీ సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఈ ప్రగతి నివేదికలను విడుదల చేయాలని చెప్పారు.

జిల్లాలతో పాటు నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుకున్న లబ్ధిదారులు, ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని డ్యాష్ బోర్డులో అందుబాటులో ఉంచాలని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత జిల్లాల పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సీఎం అధికారులను ఆరా తీశారు. నియోజకవర్గాల వారీగా ముఖ్యమంత్రి హామీల పురోగతిపై నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు.




# బ్రెజిల్ రికార్డును బద్దలుకొట్టిన జర్మనీ

2026 ఫిఫా వరల్డ్?కప్?లో మరో రికార్డ్ నమోదైంది. టోర్నీలో అత్యుత్తమ జట్లలో ఒకటైన జర్మనీ, ఐదుసార్లు ఛాంపియన్?గా నిలిచిన బ్రెజిల్ రికార్డ్?ను బద్దలు కొట్టింది. తాజాగా కురసావ్?పై జరిగిన మ్యాచ్?లోనే జర్మనీ ఆ అద్భుతమైన ఘనత సాధించింది. దీంతో ఫిఫాలో ప్రస్తుతం ఆ జట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది. టెక్సాస్ వేదికగా తాజాగా పసికూన కురసావ్?తో జర్మనీ తలపడింది. ఈ మ్యాచ్?లో ఆ జట్టుపై జర్మనీ 7-1 భారీ తేడాతో విజయం సాధించి ఫిఫా 2026లో శుభారంభం చేసింది. అయితే ఈ మ్యాచ్?లో ఒకటి కాదు రెండు కాద్ను జర్మనీ ఏకంగా ఏడు గోల్స్ చేయడం విశేషం. ఈ క్రమంలోనే పిఫా వరల్డ్?కప్ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన జట్టుగా జర్మనీ రికార్డు కొట్టింది. ఇదివరకు ఈ రికార్డు బ్రెజిల్? పేరిట ఉంది. ఆ జట్టు ఇప్పటిదాకా 238 గోల్స్ చేసింది. ఈ మ్యాచ్?కు ముందు జర్మనీ ఖాతాలో 232 గోల్స్ ఉండేవి. అయితే కురసావ్?పై ఆధిపత్యం ప్రదర్శించిన జర్మనీ రికార్డు స్థాయిలో ఏడుసార్లు బంతిని గోల్?లోకి పంపింది. దీంతో 239 గోల్స్?లో ఫిఫా హిస్టరీలో అత్యధిక గోల్స్ చేసిన జట్టుగా కొనసాగుతోంది. ఫిఫా వరల్డ్?కప్? చరిత్రలో బ్రెజిల్, జర్మనీ దేనికి అదే సాటి! ఈ టోర్నీలో ఇవి అత్యుత్తమ జట్లు. బ్రెజిల్ రికార్డు స్థాయిలో ఇప్పటిదాకా ఐదుసార్లు ఛాంపియన్ (1958, 1962, 1970, 1994, 2002)గా నిలిచింది. మరోవైపు జర్మనీ సైతం అంతే బలమైన జట్టు. ఆ టీమ్ ఇప్పటిదా నాలుగుసార్లు (1954, 1974, 1990, 2014) టైటిల్ దక్కించుకుంది. ప్రస్తుతం బ్రెజిల్- జర్మనీ మధ్య గోల్స్ తేడా కేవలం ఒకే ఒక్కటి. పైగా ఈ టోర్నీలో బ్రెజిల్ ఇంకా రెండు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. దీంతో రాబోయే మ్యాచ్?ల్లో ఎన్ని గోల్స్ చేస్తుంది? మళ్లీ తమ పాప్ పొజిషన్?ను తిరిగి దక్కించుకుంటుందా? అనేది ఆసక్తికరం. మరోవైపు, జర్మనీ కూడా ఇంకా రెండు గేమ్?లు ఆడనుంది. ఇప్పటికే టాప్ ప్లేస్ దక్కింది. ఆ పొజిషన్?ను నిలబెట్టుకోవాలని జర్మనీ కూడా నిలడగా రాణిస్తుందనడంలో సందేహం లేదు. కాగా, ఈ మ్యాచ్?లో కురసావోపై జర్మనీ 7-1 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఏడు లేదా అంతకంటే ఎక్కువ గోల్స్?ను నాలుగుసార్లు నమోదు చేసి ఏకైక దేశంగా జర్మనీ నిలిచింది. చివరిసారిగా ఆ జట్టు 2014 ఎడిషన్లో బ్రెజిల్పై ఈ ఘనత సాధించింది. ఇక ఖతార్ 2022లో గ్రూప్ దశను దాటడంలో జర్మనీ విఫలమైంది. ఈసారి టైటిల్? సాధించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్లోనే అత్యంత పిన్న వయస్కుడైన కోచ్ జూలియన్ నాగెల్స్మాన్ నేతృత్వంలో ఈ జట్టు మరింత ప్రమాదకరంగా కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి! జర్మనీ చివరిసారిగా 2014లో ప్రపంచ కప్ గెలిచింది.

# వైభవ్ సూర్యవంశీ వెనుక ఆరేళ్ల కఠిన శ్రమ



ఐపీఎల్ లాస్ట్ రెండు సీజన్లలో తన అద్భుతమైన బ్యాటింగ్తో అందరినీ ఆశ్చర్యపరిచిన యంగ్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ సక్సెస్ వెనుక ఆరేళ్ల కఠిన శ్రమ దాగి ఉంది. కేవలం 15 ఏళ్ల వయసులోనే వరల్డ్ క్రికెట్ మోస్ట్ ఎక్సైటింగ్ బ్యాటింగ్ సెన్సేషన్గా మారిన వైభవ్, రీసెంట్ ఐపీఎల్ సీజన్లలో 237 ప్లస్ స్ట్రైక్ రేట్తో 776 రన్స్ చేసి టాప్ స్కోరర్గా నిలిచాడు. ఈ సూపర్ పర్ఫార్మెన్స్తో యూకే టూర్కు వెళ్లే ఇండియా టి20ఐ టీమ్కు సెలెక్ట్ అయ్యాడు. పాట్నాలోని తన అకాడమీలో ఎనిమిదేళ్ల వయసు నుంచి వైభవ్కు ట్రైనింగ్ ఇచ్చిన చైల్డ్హుడ్ కోచ్ మనీష్ ఓఝా అతని జర్నీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేశాడు. టెన్నిస్ బాల్ నుంచి హార్డ్బాల్ క్రికెట్కు మారినప్పటి నుంచి వైభవ్ రోజుకు కనీసం 600 బంతులు అంటే దాదాపు 100 ఓవర్లు ఫేస్ చేసేవాడని కోచ్ ఓఝా చెప్పాడు. ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాన్స్టాప్గా ప్రాక్టీస్ సాగేది. ఫస్ట్ తానే స్వయంగా 200 నుంచి 300 బంతులు త్రోడౌన్స్ వేసేవాడినని, తాను అలసిపోతే సపోర్ట్ స్టాఫ్, వారు కూడా అలసిపోతే అకాడమీ బౌలర్లు వైభవ్కు బౌలింగ్ చేసేవారని తెలిపాడు. అందరూ అలసిపోయినా నెట్ సెషన్స్, బౌలింగ్ మెషిన్ల ద్వారా వైభవ్ తన బ్యాటింగ్ ప్రాక్టీస్ కంటిన్యూ చేసేవాడు. ఈ ఆరేళ్ల రిపీటెడ్ ట్రైనింగ్ వల్లే అతనిలో అద్భుతమైన మజిల్ మెమరీ, పవర్ఫుల్ బ్యాట్ స్వింగ్ క్రియేట్ అయ్యాయని విశ్లేషించాడు. సమస్తీపూర్ నుంచి రెండున్నర గంటల పాటు ట్రావెల్ చేసి వైభవ్ తన తండ్రి సంజీవ్తో కలిసి ఉదయం 5 గంటలకే పాట్నా అకాడమీకి వచ్చేవాడు. వైభవ్ కెరీర్ కోసం అతని పేరెంట్స్ ఎన్నో త్యాగాలు చేశారని కోచ్ గుర్తుచేసుకున్నాడు. వైభవ్ తల్లి ఆర్తి రోజు అర్ధరాత్రి 2 గంటలకే లేచి లంచ్ ప్రిపేర్ చేసేది. కేవలం వైభవ్, అతని తండ్రి కోసమే కాకుండా వారితో పాటు వచ్చే బౌలర్లు, అకాడమీలో పేద పిల్లల కోసం రోజు 10 నుంచి 15 మందికి సరిపోయే ఫుడ్ ప్యాక్ చేసి పంపేదని ఎమోషనల్ అయ్యాడు. పేరెంట్స్ ఫుల్ సపోర్ట్ వల్లే వైభవ్ ఈరోజు ఛాంపియన్ ప్లేయర్ అయ్యాడని స్పష్టం చేశాడు. వైభవ్ సూర్యవంశీ సక్సెస్ గ్రాఫ్ చూసిన తర్వాత ఇప్పుడు ఇండియా అంతటా పేరెంట్స్ తమ పిల్లలను క్రికెటర్లు చేయాలని డిసైడ్ అవుతున్నారు. ప్రస్తుతం ఐదేళ్ల చిన్న పిల్లలను కూడా అకాడమీకి తీసుకొస్తూ తమ బిడ్డను 'నెక్స్ట్ వైభవ్' లా మార్చాలని కోరుతున్నట్లు ఓఝా చెప్పాడు. వైభవ్ ఇప్పుడు ఇండియాలోని యంగ్ జనరేషన్కు ఒక రోల్ మోడల్, ఒక బిగ్ ఇన్స్పిరేషన్గా మారాడని సంతోషం వ్యక్తం చేశాడు. సరైన టెక్నికల్ పారామీటర్స్, కఠినమైన క్రమశిక్షణతో ఆడితే పాజిటివ్ రిజల్ట్స్ వస్తాయని వైభవ్ ప్రూవ్ చేశాడని కొనియాడాడు.




# మైదానంలో చూసే కోహ్లీ.. బయట ఉండే కోహ్లీ




## మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మీద ఉన్న ఒక బిగ్గెస్ట్ మిత్ (అపోహ) గురించి మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కోహ్లీతో కలిసి చాలా ఏళు ట్రావెల్ చేసిన శాస్త్రి, విరాట్ క్యారెక్టర్ గురించి ఓపెన్ అయ్యాడు. కోహ్లీ అహంకారి, గర్వంతో ఊగిపోతాడు, ఒక మొండి పిల్లాడిలా బిహేవ్ చేస్తాడు అని అందరూ అనుకుంటారు. శాస్త్రి మాటల ప్రకారం ఇదంతా నిజమే కావచ్చు కానీ, అది కేవలం క్రికెట్ గ్రౌండ్ వరకు మాత్రమే పరిమితం. ఫీల్డ్ బయట కోహ్లీ కంప్లీట్ డిఫరెంట్ పర్సన్ అని శాస్త్రి చెప్పాడు. మ్యాచ్ స్టార్ట్ అవ్వగానే అగ్రెసివ్ మోడ్లోకి వెళ్లి, బయటకు రాగానే నార్మల్గా మారిపోయే ఆ స్విచ్ ఆన్, స్విచ్ ఆఫ్ క్వాలిటీ కోహ్లీలో తనకు చాలా ఇష్టమని వివరించాడు. న్యూజిలాండ్ బ్యాటింగ్ లెజెండ్ కేన్ విలియమ్సన్ ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో విరాట్ కోహ్లీ ఎమోషనల్ అయ్యాడు. వీరిద్దరి స్నేహం 2008 అండర్-19 వరల్డ్ కప్ నుంచి కొనసాగుతోంది. 16 ఏళ్ల కెరీర్లో కివీస్ టీమ్ తరఫున 378 మ్యాచ్లు ఆడి ఎన్నో రికార్డులు క్రియేట్ చేసిన విలియమ్సన్ను క్రికెట్ వరల్డ్ మొత్తం గౌరవిస్తుంది. 2025లో టి20 ఇంటర్నేషనల్స్ నుంచి కూడా తప్పుకోవాలని కేన్ తీసుకున్న డెసిషన్ తర్వాత కోహ్లీ సోషల్ మీడియాలో స్పెషల్ మెసేజ్ పోస్ట్ చేశాడు. మైదానంలో ప్రత్యర్థిగా ఉన్నా, బయట మాత్రం తమ మధ్య ఉన్న ఫ్రెండ్షిప్ చాలా విలువైందని కోహ్లీ రాసుకొచ్చాడు. ఐపీఎల్లో కూడా కోహ్లీ, విలియమ్సన్ చాలా సార్లు పోటీ పడ్డారు. విలియమ్సన్ సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ టీమ్స్ కు ప్రాతినిధ్యం వహించగా, కోహ్లీ ఆర్సీబీ మెయిన్ ప్లేయర్గా ఉన్నాడు. "నీ బ్యాటింగ్ చూడటం, నీతో పోటీ పడటం నాకు ఎప్పుడూ ఒక ప్లెజర్. అంతకంటే ఎక్కువగా నీ స్నేహాన్ని, క్రికెట్ పై నీకు ఉన్న విజన్ను నేను గౌరవిస్తాను" అని కోహ్లీ చెప్పాడు. ఇప్పటి వరకు కేన్ క్రికెట్ కోసం తన వంతు కృషి చేశాడని, ఇకపై విశ్రాంతి తీసుకుంటూ లైఫ్ ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. జీవితం ఇప్పుడే మొదలైందని, అతనికి ఎప్పుడూ ఆల్ ది బెస్ట్ అని తన మిత్రుడికి ఫేర్వెల్ ఇచ్చాడు. రవిశాస్త్రి, కోహ్లీ కాంబినేషన్లో ఇండియా టీమ్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఎన్నో విజయాలు సాధించింది. కోహ్లీ గ్రౌండ్ లో చూపే ఆ అగ్రెషన్ వెనుక టీమ్ గెలవాలనే తపన ఉంటుందని శాస్త్రి క్లారిటీ ఇచ్చాడు. ముఖ్యంగా స్లో పిచ్ ల మీద కూడా కోహ్లీ తన టెక్నిక్తో రన్స్ చేయగలడని కొనియాడాడు. క్రికెట్ క్లోజ్ టు హార్ట్ అని భావించే కోహ్లీ, ఆటను ఎప్పుడూ వదిలిపెట్టాలని అనుకోడని తెలిపాడు. ఇప్పుడు విలియమ్సన్ లాంటి మిత్రుడు తప్పుకోవడంతో కోహ్లీ కాస్త ఫీల్ అయినప్పటికీ, అతని గ్లోరియస్ కెరీర్ పట్ల సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశాడు.



## వెంకటేష్, కళ్యాణ్ రామ్ కాంబో
## మరో సినిమా ప్లాన్ చేస్తున్న అనిల్ రావిపూడి



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమాలకు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి వరుస విజయాల తర్వాత అనిల్ రావిపూడి ఇప్పుడు విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో 'ఎఫ్2', 'ఎఫ్3' వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన అనిల్, కళ్యాణ్ రామ్‌తో తన తొలి చిత్రం 'పటాస్' ద్వారా సూపర్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాలో చూపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని సమాచారం. పూర్తి స్థాయి యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టైటిల్‌కు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీకి సరిపోయేలా ఈ చిత్రానికి 'సంక్రాంతి సరుకు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ టైటిల్ మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'సింగ్ గీతం' గోల్డెన్ బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్‌గా మారాయి. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నిర్మాత నాగ్ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించారు. సాధారణంగా మేము ట్రైలర్లు, ప్రమోషన్లతో సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి చాలా కష్టపడతాం. కానీ నాగ్ అశ్విన్ మాత్రం ట్రైలర్ లేకుండానే సినిమాను విడుదల చేసి విజయం సాధించారు. ఆ ఫార్ములా నాకు బాగా నచ్చింది. ఇకపై నా సినిమాలకు కూడా ట్రైలర్లు కట్ చేయను అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

# ఫేస్ ప్యాక్‌లు కాదు..
# ఆనందంతోనే అందం: రష్మిక

మెరిసే చర్మం వెనుక రహస్యం ఏంటని అడిగితే క్రీములు, ఫేస్ ప్యాక్‌ల పేర్లు చెబుతుంటారు అందరూ.రష్మిక మాత్రం 'మనసులో ఆనందం' అంటున్నారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో అభిమానులతో ముచ్చటించిన ఆమె.. తన గ్లోయింగ్ స్కిన్ సీక్రెట్ బయటపెట్టారు. ఒక అభిమాని రష్మికను ఆమె బ్యూటీ వెనుక ఉన్న రహస్యం ఏంటని అడగ్గా.. దానికి 'ఎప్పుడూ సంతోషంగా ఉండండి. మిమ్మల్ని నవ్వించే వాళ్లతోనే ఉండండి. మనలోని ఆ అమాయకత్వాన్ని కాపాడుకుంటేనే నిజమైన ఆనందం దొరుకుతుంది' అని ఆమె జవాబిచ్చారు. మనసు సంతోషంగా ఉంటే ముఖం దానంతట అదే మెరుస్తుందని వివరించారు. బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే పాజిటివిటీనే అసలైన అందమని రష్మిక చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# సల్మాన్‌తో రాజ్ నిడుమోరు చిత్రం



'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' వంటి సూపర్ హిట్ సిరీస్‌లకు దర్శకత్వం వహించిన రాజ్ నిడిమోరు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ సినిమాకు సిద్ధమవుతున్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో రాజ్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 'ఒక హాలీవుడ్ సినిమా స్క్రిప్ట్ ఇప్పుడే మొదలైంది, అది ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మరో సిరీస్ కూడా అభివృద్ధి దశలో ఉంది. మా హిందీ సినిమా నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను దృష్టిలోపెట్టుకొని, భారీ బడ్జెట్‌తో ఈ సూపర్ సినిమా రూపొందిస్తున్నారు. అక్టోబర్‌లో ఈ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తారని సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలోనూ ఈ సినిమా గురించి వార్తలు ప్రచారమయ్యాయి. ఈ చిత్రంలో రాజ్ భార్య సమంత హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వాటిని రాజ్ సన్నిహిత వర్గాలు కొట్టిపారేశాయి. ఇక, సల్మాన్ ప్రస్తుతం దర్శకుడు వంశీ పైడిపల్లి, నిర్మాత దిల్‌రాజు కాంబినేషన్‌లో వస్తున్న మూవీలో షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# నాగార్జునతో చేతులు కలపనున్న అనిల్



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో ఆసక్తికరమైన కాంబినేషన్‌కు సిద్ధమవుతున్నాడని, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చూస్తే అక్కినేని నాగార్జునతో సినిమా దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనిల్ రావిపూడి తన కెరీర్‌లో ఇప్పటికే పలువురు అగ్ర హీరోలతో కలిసి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించారు. ముఖ్యంగా సీనియర్ స్టార్ హీరోలైన మెగాస్టార్ చిరంజీవి, నటసింహం బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్‌లతో సినిమాలు చేసి విజయాలు సాధించారు. దీంతో టాలీవుడ్‌లో ఒకే తరం నలుగురు అగ్ర హీరోలతో పనిచేసే అరుదైన అవకాశానికి ఆయన మరింత చేరువయ్యారు. గతంలో నాగార్జున-అనిల్ రావిపూడి కాంబినేషన్‌పై అనేక వార్తలు వచ్చినప్పటికీ అవి ప్రచారాలుగానే మిగిలిపోయాయి. అయితే తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు మరోసారి ఈ కాంబినేషన్‌ను వార్తల్లోకి తెచ్చాయి. ఒక షో ప్రమోషన్స్ సందర్భంగా సీనియర్ నటి రాధ మాట్లాడుతూ,నేను చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జునలతో సినిమాలు చేశాను అని చెప్పగా, వెంటనే స్పందించిన అనిల్ రావిపూడి చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్‌లతో తాను చేసిన సినిమాల పేర్లను ప్రస్తావించారు. అనంతరం 'నాగార్జున గారితో మనం త్వరలో తీయబోతున్నాం' అని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ మాటలే ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తాజా సమాచారం ప్రకారం, నాగార్జున 101వ చిత్రాన్ని అనిల్ రావిపూడి దర్శకత్వం వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఈ సినిమాను 2028 సంక్రాంతి కానుకగా విడుదల చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.


# కరుప్పు విజయంతో మరింత బిజీగా త్రిష
## రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్





సౌత్ సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలకు పైగా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న హీరోయిన్ త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆమె రెమ్యూనరేషన్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలతో కెరీర్‌లో మళ్లీ బిజీ అయిన త్రిష, కొత్త సినిమాల కోసం తన పారితోషికాన్ని పెంచినట్లు సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే ఎన్నో విజయాలతో పాటు కొన్ని పరాజయాలు కూడా ఎదురయ్యాయి. అయితే ప్రతిసారి చిన్న విరామం తర్వాత ఆమె మరింత బలంగా తిరిగి వచ్చి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే కారణంగా ఆమెను సౌత్ ఇండస్ట్రీలో అత్యంత నిలకడైన హీరోయిన్లలో ఒకరిగా భావిస్తారు. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోయినా, తాజాగా కరుప్పు వంటి భారీ హిట్‌తో త్రిష మార్కెట్ మళ్లీ ఊపందుకుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్ నడుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పెరగడం, ప్రేక్షకుల్లో ఇప్పటికీ మంచి ఆదరణ ఉండటం ఆమె క్రేజ్‌కు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. యువ హీరోయిన్ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, తన అనుభవం, నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో త్రిష ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తున్నారు. అందుకే నిర్మాతలు ఇప్పటికీ ఆమెను తమ ప్రాజెక్టుల్లో భాగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఇటీవల విడుదలైన కరుప్పు చిత్రం విజయంతో త్రిషకు కొత్త అవకాశాలు మరింత పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి రూపొందే ద్విభాషా చిత్రాల కోసం ఆమెను సంప్రదిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే త్రిష తన రెమ్యూనరేషన్‌ను కూడా పెంచినట్లు వార్తలు వెలువడు తున్నాయి. మరోవైపు త్రిష చేతిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర దక్షిణాది భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి.

# పెద్ది కలెక్షన్ల దూకుడు
## మొత్తం రూ.307.98 కోట్ల గ్రాస్ కలెక్షన్లు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతూ వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. మొదటి వారం తర్వాత వీక్‌డేస్‌లో కొంత మందగించిన కలెక్షన్లు, రెండో వీకెండ్‌లో మళ్లీ ఊపందుకోవడం విశేషం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, విడుదలైన 11వ రోజు ఆదివారం 'పెద్ది' మరోసారి బలమైన ప్రదర్శన కనబరిచింది. దేశవ్యాప్తంగా సుమారు 4,133 షోల ద్వారా రూ.9.20 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించినట్లు సమాచారం. దీంతో భారతీయ బాక్సాఫీస్ వద్ద 11 రోజుల్లో ఈ చిత్రం రూ.216 కోట్ల నెట్, రూ.256.23 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'పెద్ది' మంచి స్పందనను అందుకుంటోంది. విదేశీ మార్కెట్లలో ఇప్పటివరకు సుమారు రూ.51.75 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా మొత్తం రూ.307.98 కోట్ల గ్రాస్ కలెక్షన్లను తన ఖాతాలో వేసుకున్నట్లు సమాచారం. మరోవైపు చిత్ర బృందం మాత్రం మొత్తం వసూళ్లు రూ.393 కోట్లకు చేరుకున్నాయని ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రూ.195.30 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదైనట్లు సమాచారం. ఇది సినిమా విజయానికి కీలకంగా మారిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.రెండో వీకెండ్‌లో కలెక్షన్లు మళ్లీ జోరందుకోవడంతో 'పెద్ది' మరిన్ని రికార్డుల దిశగా పయనిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఫుల్ రన్ ముగిసే నాటికి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.